తప్పకుండా తప్పతుందిచూస్తుండు. నాన్న దేముడై పోయి నిన్ను ఈ నరకంనుంచి బయట పడేస్తాడు."

"వెధవల్లారా! ఇచట్రా గదిలో చేరి మీరిద్దరూ చేసే గూడు పుఠాణీపెద్దవెధవ్వి ఇదట్రా నువ్వు చెప్పేది? నువ్వు చెడింది చాలక వాడిని కూడా చెడగొట్టాలనా వాడికి బోధ చేస్తున్నావు చదువుకుని బాగుపడమని చెపితే నేను రాక్షసుడ్నా. ఇప్పుడు దేముడ్నా" అంటూ ప్రవేశించారు రంగనాధంగారు.

గుండెలు గుభెల్లు మన్నాయి ఇద్దరికీ.

తల్లీ తండ్రీ తనమాట వింటున్నారని తెలుసుకున్న సీను "నేనేమీ తప్పు మాట్లాడ లేదు" అని గొణుగుకుంటూ షాపుకు వెళ్ళి పోయాడు.

తల్లి, తండ్రి ఇద్దరూ వంట గదిలోకి చేరారు.

"అవునండీ అన్ని పుస్తకాలేమిటండీ వేలెడేసి కుర్రకుంకలకి" అందావిడ.

"పిల్లలకి లోకజ్ఞానం, భాషాజ్ఞానం బాగా పెరగాలసి"

"అన్నీచదవటం అంటే పిల్లలకి బరువు భారం కాదుటండీ. అయినా తెలియక అడుగుతాను. మీరు చదువుకునేటప్పుడు ఇన్ని పుస్తకాలున్నాయిటండీ."

"అబ్బే! మేం చదువు కునేటప్పుడు 8పుస్త కాలుండేవి."

"అయితే సగానికి సగం పెంచారన్న మాట."

రంగనాధం గారికి పెద్దకొడుకు వాదన విన్నప్పుడే కొంత కదలిక లాంటిది జరిగింది. భార్య సమర్థన సబబుగానే తోచింది, కొడుకువి కొట్టినందుకు పుట్టెడుబాధ ముంచుకు వచ్చింది.

"అవుననుకో బరువు భారమే. కాదనను.. కాని మనం ఏం చెయ్యగలం... ఫేస్‌చెయ్యక తప్పదుగా... పిల్లలకి గట్టిగా చెప్పకపోతే ఇంకొంచెం శ్రద్ధ పట్టేదెలా?"

"కొంచం ఏవిటండీ. పక్కింటి వాళ్ళబ్బాయికి రెండు ట్యూషన్లు పెట్టించారు. అకుర్రాడు ఆ స్తమానం చదువుతూనే వుంటాట్ట, అయినా తప్పాడు." అందావిడ.

రంగనాధంగారు ఈ మాటలు చిన్నవాడు వింటున్నాడేమోనని అనుమానం వచ్చి "వాడి దగ్గర ఇలా వాగేవు. బొత్తిగా చదవటంమానేస్తాడు" అన్నారు బింకంగా.

ఉన్న ఆ కాస్త బిగువుకూడా సడలిపోయేలా భార్య ఆ రెండు ముక్కలూ అనేసింది.

"ఏం పాపమో... ఏమైపోతారో ఈ పిల్లలు. ఉన్నజీవితమంతా ముందేవుంది." అవి.

❋




ఇదిగో యీ కథల్రాయడం మానేసి చౌక దుకాణం డీలర్ ఉద్యోగమన్నా చూసు కోకూడదూ? అంది మా ఆవిడ కసవూడుస్తూ మధ్యలో అపి నాకేసి చూస్తూ. అక్కడికి నేననుకుంటే ఇంకేమీ అభ్యంతరాలు లేనట్లు! అయినా యెంత ఘోరమైన సలహా!

'సాహిత్యకారులు నన్ను చూచి నిన్ను క్షమించెదరుగాక! సాహిత్యం చౌకదుకాణం కన్నా చౌకయి పోయిందనా?'

'కాక...మహా మండి పోతుందనా? సాహిత్యములు నన్ను క్షమించేదేటి? గొప్పకిసాహిత్యకారులు ప్రేలడం గాకపోతే! సుబ్బయ్య డీలర్ ఉద్యోగం చేయబట్టి సంవత్సరం నిండ లేదు సరిగ్గా. అంతకుముందొక పూటతింటే ఇంకోపూట పస్తుఇంట్లో, ఇప్పుడో... చేయెత్తు గోద్రెజ్ బీరువా, టేబిల్‌ఫ్యాన్, అడామొగా వాచీలు, ఖరీదయిన బట్టలు, యెందుకులే ఊరికే చెప్పకోవడం. నువ్వెన్నేళ్ళుగా ఏం సంపాదించినట్లు? ఆయన కథలంటే మాకు చచ్చేంత ఇష్టమని యే పనీ పంగు లేనివారు రాస్తే... పత్రికల్లో ఆ ఉత్తరాల్లు చూసుకో వడం పుబ్బిపోవటం తప్పితే ఆ సన్నాసిగాళ్ళ కోసం యింక అదే పనిగా బ్రతుకు తెరువు సంగతి చూసుకోకుండా కథలూ కాకరకాయలూ అంటూ... అవునూ నాకు తెలీకడుగుతాను కాకరకాయలుకూడా పిరమయినై. గోగాక్కూడా పిరమైంది. ఈ పోర కట్టలు రూపాయికి పదిచ్చేవాళ్ళు. ఇప్పుడు నాల్గా! మన పెళ్ళికాక ముందునించీ మనమ్మాయి పెళ్ళికెదిగిన యిప్పటిక్కూడా నీ కథల కూలాక లేకద! తెల్లకాగితాల ధర పెరిగె...యింకు ధర పెరిగె, పోస్టుఖర్చులు పెరిగె, ఆలెక్కని నీ కథకేమన్నా ధర పెరిగిందా దేశంలో యిప్పటికీ ధరపెరగని సరుకు వాక్కమీ కథలేనన్నమాట. ఈపాటి సిగ్గులేని ఉద్యోగానికి రచయితలంఅంటూ ఇంతలావుగర్వం. కూలి న్యాయమైంది గాకపోతే కార్మికుడు సమ్మె చేస్తాడు, మా కూలితే'యింతివ్వాలని

అడగలేని య్రమొకాలు రచయితలు, యింత నోరూ, వాయీలేని అంబేదలు మీరు. కార్మికుల, కర్షకుల జీవితాన్ని చిత్రిస్తారు, కాగితాలమీద వాళ్ళ హక్కులకోసం పోరాడతారు! అంతకంటే ఆ లవ్వుస్టోరీలో లేకపోతే కొవ్వుస్టోరీలో అయి రాసుకోడమే మేలుకదా.

ఉపన్యాసం హోరుకు వొడ్డుకోడానికి చేతికి దొరికింది... కాదు, నోటికి దొరికింది అందుకున్నాను.

'పత్రికల వాళ్ళకూ యేవో బాధలుంటాయి పేపరు కొరతా...'

'అందుకు ధరపెంచి ప్రకటన్లు పెంచుకుంటార్లే. ఇంకా ముంపేటికంటే. యిప్పుడేలాభసాటిగా వున్నట్లుంది. ఎన్ని కొత్తపత్రికలు దిగినాయి రంగంలోకి! ఇంతకూ... కిధకు ధర పెరగలేదు. పెరగదూ అనివొప్పుకోడానికి అభిమానంగా వుంది అయ్యగారికి...'

ఇంతకు ముందు వుపన్యాసంలాగా దుమ్మురేగేట్లు కసవూడ్చి. నావైపు కసవు కుప్పను చూసినట్లుచూస్తూ లోపలికి వెళ్ళిపోయింది.

నిజమే కదా! గొర్రె యెంతబలిసి నా తోకబెత్తెడుగానేవుంది. ఒకవైపు రచయిత్రులు, రచయితలూ అసంఖ్యాకంగాపుట్టుకొస్తున్నారు. వాళ్ళవృత్తిని మార్కెట్లులోకి దించడమే. పత్రికలకు వూపిరి సలపని పరిశ్రమగావుంది. కొన్ని పత్రికలు. 'మా గొడౌన్‌లో సరుకు దించొద్దు. జాగాలేదు.' అని నిర్మొహమాటంగా చెప్పేకుంటున్నాయి. ఇట్లాంటి దశలో యేరచయిత కథకింత కావాలని 'డిమాండ్ చెయ్యగలడు? సమస్య పరిష్కారం కావాలంటే మరిన్ని పత్రికలు రావాలి. ఈ వున్న పత్రికల గోల భరించడమే కష్టంగావుంది. యీ సీరియల్ ఈ వారం ముగుస్తుంది. వచ్చేవారం కొత్త సీరియలే' త్వరలో సీరియల్ ప్రారంభం. నెలకో వందరూపాయలు నవలా బోనస్ గ్రస్లు, ప్రత్యేక నవలానుబంధాలు పాటకుల కిప్పటికే గజిబిజిగా... బిజీగావుంది. 'యే సీరియల్ యెందుకు పుట్టెనో, యే సీరియలెందుకు ముగిసెనో! (యే సీరియలెందుకు ముగియదో! అర్ధం కాకుండా వుంది. ఈసీరియల్సు చదివి, ఇంకా రచయితలు సీరియస్‌గాపుట్టుకొస్తుంటే బాబోయ్! బ్రతుకు భయంకరం! రచయితలకుటుంబనియంత్రణఅత్యవసరం అయితే... ఎవరు రచయిత కాకుండా యెవరాపగలరు? బెర్నార్డ్‌షా యేదో సందర్భంలో అన్నట్లుగా... సాహిత్యం పరిస్థితి అధ్వాన్నంగా వుంది. రచయితల్ని నిరోధించడం అన్యాయంగావుంది, ఇది పరిష్కరించడం అసాధ్యంగానూ వుంది.

'ఆ సుబ్బయ్యానూ, కొండయ్యానూ మీసా కింద.అరెస్టుచేస్తే బావును.'

ఈసారి చేట్లో బియ్యం పోసుకుని, రాళ్ళేరే అభినయంతో రంగప్రవేశం చేసింది నాసహధర్మచారిణి.

'నన్ను జైలు కంపాలనుకున్నదన్న మాట! హా... తెలిసెన్'

'అదేమిటి? అని ఆశ్చర్యపోయింది.'

'ఆలోచించి చూడు. ఆశ్చర్యం చాలించి అన్నాను.'

'ఓహో— అదా!' అని నవ్వి 'అంటూనే ఆ ఉద్యోగం సంపాదిస్తావా. నిన్ను అరెస్టు చేసిరా' అని అంతలో గంభీరంగామారి.

'ఛ!ఛ! ఆ మొగుళ్ళని చూసి ఆ పెళ్ళాలు అసహ్యించు కోకుండా పైగా విరగబడిపోతున్నారు. సిగ్గులేకుండా! నా ఆశ్చర్యమంతా వాళ్ళను గురించే!'


'మొగుళ్ళు సంపాదిస్తుండగా. మధ్యలో పెళ్ళాన్ని గురించి ఆశ్చర్య పడటమెందుకు


రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో

ఫోన్సు { ఆఫీసు : 77699
61325
ఇల్లు : 77158 }

# కె. యల్. యస్. ప్రసాద్ ఏజన్సీస్

మోటార్లు, పంపుసెట్లు, ఆయిల్ ఇంజన్లు, చెఱకు గానుగలు,
ఎలక్ట్రికల్ సామానుల వ్యాపారం.




కాన్వెంటు వీధి                విజయవాడ-1

పెళ్ళామా!' నా సరసం పట్టించుకునే స్థిమితం లో లేదు.

'అదిగాడు... ఈ చౌక దుకాణంలో ఇతనూ, ఆ కో ఆపరేటివ్ స్టోర్సులో అతనూ దోచుకుని తింటున్నారని అందరూ తిడుతున్నా వీళ్ళకు సిగ్గులేదు. పైగా వాళ్ళిద్దరూ తప్ప ఇంకెవరూ మనుషులు లేనట్లు గాఢంగా అతు క్కున్నారు. కొండయ్య పెళ్ళాం అంతఇదిగా అప్పుడు నాతో వుండేదా? ఇప్పుడో...వుహూ! బొత్తిగా సుబ్బయ్య పెళ్ళాం చుట్టూ తిరగడమే సరిపోయింది!'


నేను ఆమె ముఖం చూసేసరికి ఆమె తల వంచి బియ్యంలో రాళ్ళు పట్టుకుంటోంది. మొగుళ్ళు అవినీతిగా సంపాదిస్తున్నారని,భార్య లు సిగ్గుపడిన వుదాత్తమైన సంఘటనలు మన సామాజిక చరిత్రలో వినలేదు, ఇంకావీళ్ళకు అట్లాంటి సంపాదన కోసం పదండి ముందు కని తోసిన చైతన్య వంతమైన పాత్రల్నే ఆధునిక భార్యల్లో కొల్లలుగా చూస్తున్నాం. ఆ కొండయ్యా, సుబ్బయ్యా భార్యలు మాత్రం యెందుకు సిగ్గుపడతారు?

అధునిక సమాజంతోపాటు వాళ్ళూ ముం దుకు దూకాలనుకుంటున్నారు గదా! ఇదంతా నేను ఆమెతో అన్లేదు, ఆమె అంతరంగ మధ నం నాక్కొంచెం అర్థమవుతోంది. ఆ కొండయ్య భార్యను చాలాసార్లు మాయింటికి రాగా నేను చూసినాను. గమనించలేదుగానీ, యిటీవల రాకపోవటం నిజమే! అంటే ఆమె... యీమెదగ్గర్నించీ జరిగి, సుబ్బయ్య భార్యను పడుతోందన్నమాట. సరే ... సహజంగానే వుంది, అయితే .. లోకసహజం యింకో టుంది, కోపరేటివ్‌స్టోరు డైరక్టర్ కొండ య్యకూ, చౌకదుకాణండీలర్ సుబ్బయ్యకూ వాళ్ళడీలింగ్స్ వుంటాయి. వాళ్ళ భార్యలకూ సమాన హోదా వుంటుంది. సమాజంలో ఆదాయాల సంబంధాలే, వ్యక్తులమధ్య సం బంధంగా వుంది. ఈ సంగతి గుర్తించలేని మా ఆవిడ అమాయకత్వానికి సానుభూతి చూపిస్తున్నాను మనసులో. బైటికే చూపిస్తే బెడిసికొట్టినా కొట్టవచ్చును, ఆ తర్వాత నా మీద యెవరన్నా సానుభూతి చూపాల్సొస్తుంది.

'ఆలోచిస్తున్నావు, యేదో చచ్చుకథ గావాల. ఆర్నెళ్ళ తరువాత బైటికొస్తుం దేమో...పాతికో, పరకో తెస్తూ. రంగమెల్లి నాయుడుబావ రవిక తెచ్చినాడన్నట్లు' అంటూ నిష్క్రమించింది.

* * *

ఒకానొక పత్రిక్కి. కథ పంపుతానని మాటయిచ్చిన సంగతి జ్ఞాపకమొచ్చింది, ఆ




గడువు దగ్గర పడిందికూడా. సరుకు దొరుకు తుందేమోని బుర్రసొరుగులో గాలిస్తున్నాను, కడుపులో కాఫీ పడితే, బుర్రలో కథ తేల్తుం దేమోననిపిస్తోంది.

'ఇదిగో...కాఫీ...

నేను మనసులో అనుకుంటుండగానే, అమె కాఫీ తెచ్చినందుకు ఆశ్చర్యం కలిగింది, ఆ ఆశ్చర్యం ఆమెను చూసినతర్వాత హఠాత్తుగా పెద్దదైంది.

'ఈచీరె బావుందా?' అంది చుట్టూ చూసు కుంటూ, సర్దుకుంటూ.

'ఎంత?' అన్నాను కప్పు అందుకుంటూ.

'ఎట్లా వుందంటే...' అంది వి(ని)సుగు నవ్వుతో,

'ఎంతో చెబితేకానీ, యెట్లావుందో చెప్ప లేను'

'అది డబ్బునుపట్టి యేర్పడింది. డబ్బు తక్కువయితే చీరె అందంగా వుంటుంది. ఎక్కువయినట్లనిపిస్తే, అందంగా వున్నట్లని పించదు, అంతేనా? అదిమంచి 'టేస్ట్' కాదు.

నేను మాట్లాడకుండా 'సిప్' చేస్తున్నాను.

'పోనీ ... ఎంతెంటుందో చెప్పుకో!'

'ఎట్లావుందో తెలుసుకుంటేగానీ, యెంతుం టుందో వూహించలేను'

'అంతా మతలబీ యవ్వారం!' అని జలజలా నవ్వింది. అంతనవ్వూ నవ్వడం అసహజంగా వున్నా, అమె సంతోషంగా వున్నందుకు సహజంగానే నాకూ సంతోషం కలిగింది.

'బజార్లో అయితే యింకో ముప్ఫయి యెక్కువుంటుంది' అంది తృప్తిగా చూసు కుంటూ.

అంటే, యీచీరె బజార్లో కొన్లేదన్నమాట! 'మరి'...అన్నట్లు చూసినానేమో మరి మొద యింది కథనం.

కాంతమ్మ (అంటే కోపరేటివ్‌స్టోర్ డైరెక్టర్ భార్య.) నాకో ఫారెన్‌నైలెక్స్ చీరె తెప్పించి యివ్వాలని చాలా రోజులుగా అను కుంటూందట. ఇందాకా కుదర్లేదట పాపం! ఒక్కచీరె తెప్పించి యివ్వకుండా నా దగ్గరికి రావడానిక్కూడా ఆమె మొకం చెల్లలేదట. ఎప్పుడూ అడిగినవాళ్ళే అడుగుతారట, ఎందు కడగరూ, ముప్ఫయి రూపాయలు మిగులు. ఒకొక్కరు నాలుగూ, ఐదూ కొన్నారట! అందులో ఆయన వాటాకు కొద్దిగానే వస్తాయి కద, వాటిలోనే బంధువులకివ్వాల, ఆఫీసర్ల కివ్వాల, యెవరికివ్వకపోయినా నిష్ఠూరాలు! వాళ్ళుమాత్రం యేంచేస్తారు పాపం! జనంలో బొత్తిగా నీతి పోతూంది నానాటికీ, కక్కుర్తి పెరిగిపోయింది! యెవరి లాభం వాళ్ళు చూసు కోడమే!'

కప్పు అందుకుని...అటూ ఇటూ వెనక్కీ, ముందుకూ చూసుకుంటూ, చీరె సవరించు కుంటూ పోయింది,...నాకేసి చూడకుండా!